# మాధురి



కుమారి అయ్యగారి నాగజ్యోతి

గుమ్మంలో కారాగిన చప్పుడు విన్న లీల వీదిలోకి తొంగిచూచి వంటింట్లో మజ్జిగ చేస్తున్న తల్లి దగ్గరకు వెళ్ళి "అమ్మా! చంద్రం మామయ్య, మాధురి వదిన వచ్చారు" అని చెప్పి వచ్చినంత త్వరగా వీధిలోకి వెళ్ళిపోయింది.

కూతురు మాట విన్న సావిత్రమ్మ చేతికి వున్న వెన్న వంటికి రాసుకుంటూ వరండా లోనికి వచ్చేసరికి అన్నగారు, మేనకోడలు ఎదురయ్యారు ఆమెకి.

మాదురిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ "ఏంరా అన్నయ్యా అంతా కులాసానా! వదినను కూడా తీసుకొని రాలేకపోయావా ?" అని అన్నగారిని పలుకరించి.

"ఒరే వెంకన్నా కారులో సామాను మేడ మీద గదిలో పెట్టు" అని అన్నగారికి కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు అందించింది. చెల్లెలి చేతిలోని నీళ్ళందుకుంటూ "ఏమమ్మా సావిత్రి మీ ఆయనగారి నిద్ర యింకా కాలేదా ?" అన్నాడు చంద్రశేఖరము.

"లేచి చాలా సేపయిందన్నయ్యా అలా పొలందాకా వెళ్ళారు. ఇప్పుడే వచ్చేస్తారు. ఈ లోపల మీరు ఫలహారాలు అవీ కానీయండి. మోహన్ కూడ నిన్ననే వచ్చాడు వూరినుంచి "ప్రయాణ బడలికవల్ల యింకా లేవనట్టుంది" అని మాధురిని తీసుకొని వంటింటిలోనికి వెళ్ళిపోయింది.

ఇంతలో మేడదిగి వస్తున్న మోహన్ మేనమామను చూసి "హల్లో మామయ్యా ఎప్పుడు వచ్చావు ?" అని పలుకరించాడు. "ఇప్పుడే వచ్చామురా. సరేగాని బాగా చదువుతున్నావా ? క్లాస్ రావాలి. మరి" అన్నాడు చంద్రశేఖరం. మేనమామ మాటలకు నవ్వేసి అటూ, ఇటూ చూసి "ఒక్కడివే వచ్చావా మామయ్యా ?" అని ప్రశ్నించాడు మోహన్.

ఆ ప్రశ్నలోని అంతర్యం గ్రహించి నవ్వుకొని "మాధురి కూడా వచ్చిందిరా. అసలు వారంరోజులనుంచి అది ప్రయాణం కడితే ఈరోజు దానిని యిక్కడ దిగబెట్టి వెళ్ళడానికి నాకు తీరింది. అది ఒక వారం ఉంటుంది. కాని నేనే భోజనము చేసి వెళ్ళిపోతాను" అన్నాడు చంద్రశేఖరం.

మాధురి వచ్చిందన్న మాట విన్న మోహన్ ముఖం వికసించింది. ఎప్పుడెప్పుడు ఆమెను చూద్దామా అన్న తహతహ అతనిని అక్కడ నిలవనివ్వటము లేదు.

"ఎప్పుడు వచ్చావు బావా?" అన్న మాటకి వెనక్కి తిరిగిన మోహన్‌కు అక్కడ కనిపించిన తండ్రి ఆపద్బాంధవుడిలా కనబడ్డాడు. నెమ్మదిగా తను అక్కడినుండి జారుకున్నాడు.

పెరటిలోకి వెళ్ళిన మోహన్‌కి లీలా, మాధురి బాదంచెట్టు క్రింద కనబడ్డారు, నెమ్మదిగా అక్కడకుచేరి "లీలా! యీ బస్తీ దొరసాని ఎప్పుడు వూడి పడిందమ్మా" అన్నాడు చెల్లెల్ని. "ఓహో! తమరు బస్తీ దొరలు కారా? అయినా సిటీలో ఉన్నంత మాత్రాన పల్లెటూరికి రాకూడదా? అసలు నాకు అక్కడికంటే యిక్కడే బాగుంటుంది. ఈ ప్రకృతి అవీ చూస్తుంటే" అంది మాధురి. "అయితే అమ్మాయిగారు పల్లెటూరిలోని ప్రకృతి అందచందాలు తిలకించడానికి వచ్చారన్న మాట" అన్నాడు కొంత నిరుత్సాహంగా. "అబ్బే తమరిని తిలకించడానికి వచ్చాము" అంది దబ్బింపుగా మాధురి.

ఇంతలో సావిత్రమ్మ పిలుపు విన్న లీల లోపలకు వెళ్ళింది. మోహన్ మాధురికి కొంత దగ్గరగా జరిగి "నిజంగా ఎవరికోసము వచ్చావు చెప్పవా మధూ" అన్నాడు ఆమె కళ్ళలోనికి చూస్తూ.

"నీకు తెలియదా బావా ? నే నె వ రి కోసము వచ్చానో" అంది చిలిపిగా అతని వైపు చూస్తూ,

ఆ జవాబుకు మోహన్ తృప్తిగా గాలి పీల్చుకున్నాడు. ఇంతలో లీల వచ్చి అమ్మ మిమ్మల్ని రమ్మంటున్నది, అని వాళ్ళను పిలుచుకుని వెళ్ళింది. మధ్యాహ్నం భోజనాలు

కాగానే చంద్రశేఖరంగారు వెళ్ళిపోయారు.

సాయంకాలము మోహన్, లీలా, మాధురి తోట చూడడానికి వెళ్ళారు. తోటలోనికి అడుగు పెట్టగానే జామిచెట్టు వైపు పరుగు పెట్టింది లీల· తోటకు ప్రక్కగా వున్న చెరువు చూసి అటువైపుకి పరుగు తీసింది మాధురి. ఆమెను అనుసరించి తనూ చెరువు వైపు వెళ్ళాడు మోహన్.

నీళ్ళలో కాళ్ళు పెట్టి ఆడిస్తున్న మాధురి ప్రక్కన కూర్చుంటూ "నీళ్ళల్లో కాళ్ళు పెట్టకు మొసళ్ళుంటాయి అందులోను మగ మొసళ్ళు పట్టుకుంటే వదలవు జాగ్రత్త"లని చిలిపిగా ఆమెవైపు చూసాడు.

"నీకాభయ మక్కరలేదు బావా నీ మరదలు అటువంటి మొసళ్ళకేమి జడువదు."

"నిజంగా !!!" అని మోహన్ అంటూ యుండగానే కెవ్వుమని అరచి మోహన్ వడిలో వాలిపోయింది మాధురి.

అరెరే!!! ఏమైంది? అని కాలివైపు చూసిన మోహన్‌కి ఆమె కాలుపట్టుకున్న చిన్న చేపపిల్ల కనబడింది. దానిని తీసిపారేసి పకపకా నవ్వుతూ "అయ్యో ... మధూ యింతేనా నీ ధైర్యము" అని ఆమెవైపు చూసిన మోహన్‌కు అరమోడ్పుగా కన్నులు మూసుకుని తన్మయంగా వున్న మాధురిని, అందమైన ఆమె ముఖాన్ని చూస్తూ, ఆమె నల్లని ముంగురులు సవరిస్తూ "మధూ" అన్నాడు. "బావా! మనము ఎప్పుడూ యిలానే వుంటే ఎంత బాగుంటుంది" అంది.

# మాధురి

"ఆ రోజులు తొందరలోనే వస్తాయి మధూ"

ఇంతలో అరముగ్గిన జామకాయలు రెండు చేతులతోను పట్టుకొని వస్తున్న లీలనుచూసి సర్దుకొని కూర్చున్నారు. తను తెచ్చిన కాయలు వారిద్దరికి యిచ్చి తనూ తింటూ "ఎలాగున్నాయి మాతోట కాయలు వదినా?" అని అడిగింది.

"చాలా బాగున్నాయి. మరి మనము తోట అంతా చూడవద్దా" అని తోటను చూడడానికి దారితీసిన మాధురిని అనుసరించారు మోహన్, లీల.

అక్కడవున్న పదిరోజులు పది నిమిషాల్లా గడిచాయి మాధురికి. సావిత్రమ్మగారు మాధురిని ఎంతో ప్రేమగా చూసుకొనేవారు. అంతేకాదు ప్రతివారితోను మా కాబోయే కోడలు అని చెప్పుకొని మురిసి పోయేది. ఆ పదిరోజులలో మాధురి, మోహన్‌ల సన్నిహిత్వం ఎక్కువైంది.

కూతురును తీసుకొని వెళ్ళడానికి వచ్చిన అన్నగారితో ముహూర్తాలు త్వరగా చూడండిరా అని హెచ్చరించిన సావిత్రమ్మతో "రిజల్ట్సు రానీ అమ్మా" అన్నారు చంద్రశేఖరంగారు. ఆ యింటిని, బావను, వదలలేక బయలుదేరింది మాధురి.

కాలం ఎప్పుడూ ఒకలా నడువదు. అందమైన వెన్నెల వెనుక కారుమబ్బులు కూడా వుంటాయి. చంద్రశేఖరంగారి జీవితాన్నిచూసి కాలం పరిహసించింది. ఆయన సంసారాన్ని వెన్నెల కాటేసింది.


అన్యోన్యంగా యున్న వారి దాంపత్య జీవితాన్నిచూసి భగవంతుడు ఓర్వలేక ఆయన భార్యను ఆయన నుండి వేరు చేసాడు. వివాహమైన మూడు సంవత్సరములకు వారి అనురాగ ఫలంగా పుట్టింది మాధురి. వారి సంసార నౌక పాతిక సంవత్సరాలు యే ఒడుదుడుకులు లేకుండా సాగిపోయింది.

భార్య పోవడంతో ఆయన జీవితం వక్రమలుపు తిరిగింది. స్నేహితులతో సరదాగ తీసుకొనే డ్రింక్స్ ఇప్పుడు రోజుకు సీసాలు సీసాలు కాళీ అయ్యే స్థితికి వచ్చింది. ఆయన నిర్లక్ష్యం వలననే బాధ్యతా యుతమైన ఆయన ఉద్యోగం కూడా ఆయనను వదలి వేసింది.

తల్లి పోయిన దుఃఖములో యున్న మాధురికి తండ్రి ప్రవర్తన గోరుచుట్టుమీద రోకటి పోటులాగుంది తండ్రిని వారించే ధైర్యము లేదా అబలకు. చంద్రశేఖరంగారి ఆరోగ్యం రోజు రోజుకు క్షీణించ సాగింది. ధైర్యంచేసి "ఏమిటి నాన్నా మీ ఆరోగ్యం విషయం అసలు పట్టించు కోవటం లేదు? మీరు యిలాగైతే ఎలాగ చెప్పండి?" అని మాధురి లంటే "హూ ... నా ఆరోగ్యం ఎలాగుంటే ఏమిటమ్మా దేవతలాంటి మీ అమ్మ పోయాక" అనేవారు. "మీరు అలాగంటే ఎలా నాన్నా ? నాకు యింకెవరున్నారు ?" అని గుడ్లమ్మటి నీరు కారుస్తున్న మాధురి తల నిమురుతూ "నీకేమమ్మా నిన్ను పువ్వుల్లో పెట్టుకొని చూసుకునే మోహన్ వున్నాడు" అనేవారు.

భార్య సంవత్సరీకాల సమయానికి చంద్రశేఖరంగారి ఆస్తి సగానికి పైగా తరిగిపోయి అనారోగ్యం హెచ్చింది. ఈ విషయాలు ఆనోట ఆనోట సావిత్రమ్మగారి దాకా వెళ్ళాయి. భార్య సంవత్సరీకాలు చాలా నిరాడంబరంగా జరిపించారు చంద్రశేఖరంగారు.

పంటలు యింటికి వచ్చే సమయమనే నెపంతో వదినెగారి సంవత్సరీకాలకు రాలేదు సావిత్రమ్మ. ఇంటి పరిస్థితులతో కుమిలి పోసాగింది మాధురి. ఏ పరిస్థితులు ఎలా మారినా ఆ యింటి వంట మనిషి వెంకమ్మ మాత్రము మాధురిని కంటికి



రెప్పలా చూసుకుంటుంది. ఆమెది చిన్నప్పటి నుంచి పెంచిన ప్రేమ

కష్టాలు ఎప్పుడూ ఒంటరిగా రావు అనారోగ్యంతో మంచము ఎక్కిన చంద్రశేఖరము గారు తన జీవిత కాలము యింక

## మాధురి

రోజులలో వుందని చెల్లెల్ని, బాపమరదిని రమ్మని ఉత్తరం వ్రాసాడు బనారసులో మెడిసిన్ చదువుతూయున్న మోహన్‌కు

యిక్కడి పరిస్థితి వివరిస్తూ ఎలాగైనా ఒక్కమారు వీలుచూసుకొని రమ్మని రాసింది మాధురి

మాధురి వుత్తరం అందిన వెంటనే వచ్చాడు మోహన్. అక్కడి పరిస్థితులు




లింటాస్-ZUA 38-140 TL (RR)

చూసి నిశ్చేష్టుడైపోయాడు. అతన్ని చూసి "బావా! అని అతని భుజంమీద తల పెట్టి బావురుమని యేడ్చింది" మాధురి. ఆమెను ఓదార్చడం చేతకాక 'ఊరుకో మధూ! కష్టాలు కలకాలం నిలచిపోవు తప్పకుండా మామయ్య కోలుకుంటాడు' అని ఆమె కన్నీరు తుడిచాడు మోహన్.

"ఇంకేమి మిగిలింది బావా! కష్టాలు నిలబడక పోవడానికి ఈ యిల్లు తప్పించి ఏమీ మిగలలేదు. పోనీ అంటే నాన్నగారి ఆరోగ్యం చూద్దామంటే, అయన పరిస్థితి చూస్తూవుంటే అయనేనా నాకు దక్కుతారు అనే నమ్మకం లేకుండాపోయింది. ఏడవక నేను చేయగలిగింది ఏముంది చెప్పు" అని వెక్కివెక్కి ఏడుస్తున్న మాధురిని చూసి తను కూడ దుఃఖము ఆపుకోలేకపోయాడు.

ఆటో దిగి లోపలికి వచ్చిన సావిత్రమ్మ అక్కడ కొడుకును చూసి ముఖం విట్లించుకొని "నీవు ఎప్పుడు వచ్చావురా? యిక్కడికి" అంది.

"ఇక్కడ పరిస్థితి బాగుగాలేదు ఒకసారి వచ్చి వెళ్లమని మాధురి వుత్తరము రాస్తే వచ్చానమ్మా" అన్న కొడుకు మాటలకు ముభావంగా వూరుకుంది. తల్లిలో ఈ మార్పు ఏమిటా అని అనుకుంటూ ఆమెను ఏదో అడగబోయిన మోహన్ మాధురి రాకతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు.


"రండి అత్తయ్యా రండి మావయ్యా" అని సాదరంగా వాళ్లను ఆహ్వానించి తండ్రి గదిలోనికి దారి తీసింది మాధురి "నాన్నకు ఎలాగుందమ్మా" అడిగారు రఘురామయ్య గారు. "ఏమీ బాగులేదు మామయ్యా. రండి చూద్దురుగాని" అని లోపలికి దారి తీసింది. అన్నగారిని చూసిన సావిత్రమ్మకి దుఃఖము ఆగలేదు. అప్పటికే మాట పడిపోయింది చంద్రశేఖరం గారికి. చెల్లెలికి ఏదో చెప్పాలని ప్రయత్నముచేసి చేతకాక ఆమెవైపు ఆశగా చూశారు. కొంతసేపటికి భారమైన హృదయాలతో అందరు గది బయటికి వచ్చారు.

ఎంతో ఆపేక్షగా మాట్లాడే మేనత్త ముభావంగా వుండడము మాధురిని చాలా బాధించింది. సావిత్రమ్మ కొడుకును పిలిచి "నీవు యిక్కడ వుండి చేయవలసినది ఏమి లేదు సాయంకాలము బండిలో బనారస్ వెళ్లిపో. చదువు పాడైపోతుంది" అని ఆజ్ఞాపించింది.

తన మనస్సులోని కోరిక చెల్లెలికి చెప్పకుండానే భార్యను చేరుకున్నారు చంద్రశేఖరం గారు. మాధురి దుఃఖాన్ని ఆపడం ఎవ్వరికి సాధ్యంకాలేదు. సావిత్రమ్మ ఒకటి రెండు మార్లు "వూరుకో అమ్మా అందరు అదృష్ట జాతకులు వుండరు, తల్లీ తండ్రులను యింత త్వరగా పోగొట్టుకోవడం నిజంగా దురదృష్టం. చేసుకున్నవాళ్లకు చేసుకున్నంత" అని ఓదార్చుతున్నట్లు వ్యంగ్యంగా అనేది.

అంత దుఃఖములోను మేనత్త మాటలకు ఆశ్చర్యపోతూ చూసేది మాధురి. వంట మనిషి వెంకమ్మ చూపే అప్యాయతకు కరిగిపోయేది.

చంద్రశేఖరంగారికి కావలసిన ఖర్మకాండ అంతా దగ్గరుండి జరిపించారు రఘురా



మయ్యగారు. మర్నాడు బయలుదేరుతారనగా భార్యతో "మాధురిని కూడా మనతోనే తీసుకొని పోదాము ఎలాగూ మన యింటికి రావలసిన పిల్లేకదా! ఇక్కడ ఒక్కర్తి వుంటే బెంగటిల్లి పోతుంది" అన్నారు రఘురామయ్యగారు.

భర్త మాటలకు మండిపడుతూ "మాధురిని మనతో తీసుక వెళ్ళడమా! చాల్లెండి చెప్పొచ్చారు. ఒక తల్లా తండ్రా ముద్దు ముచ్చట్లు తీర్చడానికి పోసీలే అంటే బ్యాంక్‌లో దమ్మిడీ లేదు. రేపొద్దున పెద్ద డాక్టరు కాబోయే నాకొడుక్కి లక్షల లక్షల కట్నం వస్తుంది. పోనీ అంతగా కావాలనుకుంటే కొంత ఖర్చు మనం భరించి గంతకు తగ్గ బొంతలాగ ఎవడికో కట్టపెడదాం దాన్ని. అంతేకాని వెర్రిమొర్రి ఆలోచనలు మటుకు చేయవద్దు" అంది సావిత్రమ్మ.

ఆ మాటలు ప్రక్కనే వరండాలో కూర్చుని శూన్యంలోకి చూస్తున్న మాధురి చెవికి విద్యుద్ఘాతంలా తగిలాయి కొంచెం సేపటికి తేరుకుని "ఛీ...ఛీ...యేం ప్రపంచం బాబు డబ్బు...డబ్బు... ఆరోజు తన తండ్రి రెండుచేతులా అర్జిస్తున్న రోజు కార్లల్లో తిరిగే తనను అందరికి చూపించి మాకోడలు అని మురిసిపోయిన మేనత్తేనా ఇలా మాట్లాడేది. ఆఖరికి ప్రేమాభిమానాలు, రక్తసంబంధాలుకూడా డబ్బుతోనే ముడిపడి వుంటాయి కాబోలు" అని ఆలోచించ సాగింది మాధురి.

భర్తతో వాదించి రుస రుస లాడుతూ బయటకు వచ్చిన సావిత్రమ్మ మాధురి అక్కడ వుండడం చూసి వులిక్కిపడి మళ్ళీ సర్దుకొని యేమి జరుగనట్లు "ఏమమ్మా మధూ వంటరిగా యిక్కడ కూర్చున్నావు" అంది.

ఇంతలో యేదో జ్ఞాపకం వచ్చినట్లు "అమ్మా! మధూ! మీ అమ్మవి బోలెడు ఖరీదైన పట్టుచీరెలు బీరువాలో పడేసారు పోనీ ఓ నాలుగు లీలకు యివ్వకూడదు రేపు ఎవరైనా పెళ్లివారు వస్తే కట్టుకోవడానికి వుంటాయి" అంది యేదో రహస్యం చెపుతున్నట్లు దగ్గరగా జరిగి.

"నా ముద్దు ముచ్చట్లు అవి వాటితోటే తీరాలి కదా అత్తయ్యా నాకు

కొనిపెట్టడానికి ఒక తల్లా తండ్రా ?'' అని విసురుగా లోపలికి వెళ్ళిపోయింది మాధురి. ఆ మాటలు వీపుమీద ఛెళ్ళున చరిచినట్లు యింది సావిత్రమ్మకి. ''ఏం చూసుకొనో ఆ విరగబాటు'' అని సణుక్కుంది యేమీ చెయ్యలేక.

అన్నీ పోగా అఖరుకు యిల్లొక్కటే మిగిలింది మాధురికి. ఆ యింటితోపాటు వంట మనిషి వెంకమ్మ పనివాడు గంగులు ఆమెను వదలలేదు. ''ఈ నిర్భాగ్యురాలిదగ్గర యేం బాగుపడతారు మంచి యిల్లు చూసుకొని వెళ్ళిపోండి'' అన్న మాధురి మాటలకు అడ్డుపడుతూ.

''కష్టాలలో లినడానికి గతిలేని మమ్మలను వేరదీసి మాకు యింత నీడ నిచ్చారు బాబు గారు. యిప్పుడు యిన్ని కష్టాలలో వున్న మిమ్మలను వదలి మా దారిన మేము ఎలా పోగలం తల్లీ ?'' అని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు గంగులు.

''అదేమిటమ్మా మాధురీ ! కష్టాలు కలకాలం వుండిపోవు భగవంతుడి దయవల్ల మళ్ళీ మంచి రోజులు వస్తాయి. నిన్ను వదలి వెళ్ళిపోవడానికి మేమంత విశ్వాసఘాతకులం

## మా ధు రి

కాము తల్లీ'' అని ఓదార్చింది వెంకమ్మ. ''చూడమ్మా ఓ పని చేద్దాము మనకు యింత యిల్లు ఎందుకు కొంతభాగం అద్దెకు యిచ్చేద్దాము కొంత ఒడుదుడుకులు తగ్గుతాయి'' అని సలహా చెప్పింది. ఆ ఆలోచన నచ్చిన మాధురి, ఆ సలహానే అమలు జరిపింది. అంత దుఃఖములోను వాళ్ల ఆదరణకు ముగ్ధురాలైంది మాధురి.

ఇంక ఆమెకు తండ్రి చెప్పించిన చదువు, సంగీతము, వుండనే వున్నాయి, కాని యింత గొప్పగా బ్రతికి ఒకరి క్రింద పని చెయ్యడానికి ఆమె అంతరాత్మ అంగీకరించలేదు. వెంకమ్మ సలహాతో రేడియో స్టేషనులో ఆడిషన్‌కు అప్లయి చేసింది, అందులో సెలెక్టు అయి ఒకటి రెండుసార్లు ఆమె రేడియో ప్రోగ్రాము యిచ్చేసరికి, ఆమెలో వున్న అద్భుత శక్తి నలుదైనులా వ్యాపించింది. ఆమె పాట విన్న ఒక సినిమా డైరెక్టరు తన సినిమాలో ప్లేబేక్ పాడమని కోరాడు. కొన్నాళ్లకు ఏ సినిమాలో చూసినా కుమారి మాధురి పాడిన పాట తప్పనిసరిగా ఒక్కటైనా వుండేది. ఇప్పుడు ఆమె ఒక క్షణం కూడా తీరికలేని బిజీ ఆర్టిస్టు

ఒక్క క్షణం తీరిక దొరికినా బాసను గురించి ఆలోచన ఆమెను వేన్నాడేది. ఆ ఆలోచనల నుంచి దూరంగా వుండడానికి అనేక వ్యాపకాలు కల్పించుకొనేది.

''ఈనాటి చిత్రసీమ కార్యక్రమంలో మాధురిగారు పాడిన కొన్ని పాటలు గ్రామ ఫోను రికార్డులు విన్నారు'' అన్న ఎనౌన్సుమెంటు విన్నాక తన్మయంలో నుంచి తేరుకుని కళ్ళు విప్పిన మోహన్‌కు ఎదురుగుండా కాఫీ కప్పుతో నిలబడ్డ సావిత్రమ్మ కనపడింది. ఆమె కళ్లు కోపంతో ఎర్రబారి వున్నాయి. ''అయిందా ఏ తన్మయత్వం. నీకు పిచ్చిగానీ పట్టిందా ? ఎప్పుడూ ఆ దిక్కుమాలిన దాని నామస్మరణేనా ! అసలు నా మాటంటే లక్ష్యం వుంటేగా నీకు. నా మాట వినరా మోహన్, మాదురికి యేదో ఒక సంబంధం చూసి మేను పెళ్లి చేస్తాముగాని, నీవు ఆ ఎం. ఎల్, ఏ. గారి అమ్మాయిని చేసు కోరా బోలెడు కట్నము యిస్తారు చక్కగా ముద్దా ముచ్చట్లూ తీరుస్తారు'' అని చెప్పుకుపోతున్న సావిత్రమ్మ '' అమ్మా !!! ''


దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డీ గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట)లిమిటెడ్
మదరాసు 17.

సెక్సు విజ్ఞానానికి మొదటి మెట్టు
వాత్స్యాయన కామసూత్రాలు
షుమారు 300 పేజీలుగల
పుస్తకం. బొమ్మలతో.
వెల : రు. 10/- పోస్టేజి అదనం.
బాల సరస్వతీ బుక్ డిపో,
6, సుంకురామచెట్టి స్ట్రీట్,
మద్రాసు-600001, ఫోన్ : 29868.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం !

గాస్త్ర ప్రయోగం, అంగం విస్తదై అవసరకాలమందు సంతృప్తి, శుక్ల నష్టము, పుంసత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా.దేవర, ఫోన్.551,మార్కెటుగుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 9-, శివాజీస్ట్రీట్, మద్రాసు-17.

ఏప్రియల్ 1976 సంచిక నుంచీ
ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి నవల
సత్యం శివం సుందరం
జ్యోతి తో సీరియల్‌గా చదవగలరు.
మార్చి నెల జ్యోతిలో పూర్తినవల 'నాలుగిళ్ల లోగిలి' పవని నిర్మలప్రభావతి రచన

అన్న మోహన్ అరుపుతో వులిక్కిపడింది. "మాదురికి మీరు పెళ్లి చేయవలసిన పని లేదమ్మా, ఆమె పేరు చెబితేనే ప్రతివాళ్ళు బ్రహ్మరథం పడతారు. మాధురి అంటే ఎవరనుకున్నావు. తల్లీ తండ్రి లేనిది, మేనత్త చేత అవమానాలుపడ్డ మనిషికాదమ్మా. ఈనాడు మాధురి అంటే ఆబాల గోపాలనికి ప్రీతిపాత్రురాలు నిగర్వి, సహనము మూర్తీభవించిన దేవతామూర్తి. ఆమెకాదు, ఆమెను కాదన్న మనము దిక్కుమాలిన వాళ్లము. ఈరోజే చెపుతున్నానమ్మా నేను పెళ్ళంటూ చేసుకుంటే మాధురినే చేసుకుంటాను లేక పోతే నీ కొడుకు జీవితాంతము బ్రహ్మచారిగానే వుంటాడు జ్ఞాపకముంచుకో" అని విసురుగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

భోజనానికి కొడుకును పిలవడానికి వచ్చిన సావిత్రమ్మ రగ్గు కప్పుకొని పడుకున్న మోహన్ వంటిమీద చెయ్యివేసేసరికి అతని ఒళ్ళు వేడిగా కాలిపోతూ వుంది. గాభరాగా క్రిందికి వచ్చి భర్తకు చెప్పి డాక్టరుకు కబురు చేసింది.

డాక్టరు వచ్చి యింజక్షన్ యిచ్చాడు. వారం రోజులు ట్రిట్‌మెంటు చేసిన తర్వాత డాక్టరు పెదవి విరచి "ఇంక యిక్కడ లాభం లేదు వెంటనే పట్నం తీసుకుని వెళ్ళండి" అన్నాడు. ఆమాటలకు మరీ బెంబేలుపడి వెంటనే అతనిని పట్నం తీసుకొని వెళ్ళి హాస్పటల్‌లో జాయిన్ చేసారు. జ్వరం తీవ్రత ఎక్కువయింది పరాకు మాటలు ప్రారంభించాడు మోహన్ "మధూ...ఒక్కసారి యిక్కడకు రావా...నామీద కోపమా... ప్లీజ్ ఒకసారి వచ్చి నన్ను క్షమించానని చెప్పవా ? ప్లీజ్ ఒక్క పాటపాడవా మధూ" అంటూ పలవరిస్తున్న కొడుకును చూస్తూ వుంటే సావిత్రమ్మ గుండెలు అవిసిపోతున్నాయి దానికితోడు రఘురామయ్యగారు "ఆస్తులు, అంతస్తులు అంటూ చిలకా గోరింకల్లా వున్న వాళ్లని విడదీసావు. నిక్షేపంలాగుండే పిల్లాడెలాగున్నాడోచూడు. చేతులారా చేసుకున్నాక అనుభవించు" అని ఆమెమీద విరుచుకపడ్డాడు.

డ్రాయింగ్ రూములో కూర్చుని క్రొత్త పాటకు ట్యూన్ కుదుర్చుకుంటున్న మాధురి చెప్పుల చప్పుడుకి తల పైకెత్తి ఎదురుగుండా వున్న లీలను చూచి ఆశ్చర్యానందాలతో ఆమె దగ్గరకు వెళ్ళి "అరే లీలా ఈవేళప్పుడు

## ఇప్పుడు నేను

—డా॥ సి. నారాయణరెడ్డి

మంచు మంటలూ
మౌన ఘంటలూ లేని
విముక్త్తిణ్ని.
ఇప్పుడు మిట్టమధ్యాహ్నం
ఎండలో పల్లవిస్తున్న
సశక్త్తిణ్ని.
అంతా శూన్యం; ఎడారిలా
ఆవులించే దైన్యం.
నెత్తిపై పడనున్న కత్తినే
నిలదీసే కారుణ్యం.
చీకట్లో సాగే నడక
వేకువ కాళ్లకు రూపాంతరం.
పానకంలో పొడమే పుడక
పర్యాయ రుచికే నామాంతరం.

యిక్కడికెలా వచ్చావు ?" అంది. మాధురి ఆప్యాయతకు, ఆదరణకు కళ్లమ్మట నీళ్ళు తిరిగాయి. "మేము పట్నము వచ్చి మూడు రోజులయింది వదినా. అన్నయ్యకు చాలా సీరియస్‌గా వుంది. యిక్కడికి తీసుకొని వచ్చి హాస్పటల్‌లో జాయిన్ చేసాము. కళ్ళు మూసినా, తెరచినా, మధూ... మధూ... అని ఒకటే కలవరిస్తున్నాడు వదినా; అమ్మ నీకు చాలా అన్యాయం చేసింది. అది మరచిపోయి, ఎలాగయినా అన్నయ్యను కాపాడుకో వదినా" అని మాధురి కాళ్ళు పట్టుకుంది లీల.


ఆమెను లేవనెత్తి "ఛా ... బావకోసం నన్ను యింతగా బ్రతిమలాడాలా అతనికోసం నా ప్రాణమైనా యిస్తాను. పద పోదాం" అని లేచి లోపల వెంకమ్మతో చెప్పి బయట పోర్టికోలో వున్న కారు దగ్గరకు దారి తీసింది.

ఆసుపత్రి గేటులో నుండి దూసుకు వచ్చిన కారులో నుండి దిగిన మాధురిని, లీలను చూసిన సావిత్రమ్మ ఆశ్చర్యపోయింది. "మాధురి యింత ఉచ్ఛ స్థితిలో వుందా" అన్న ఆశ్చర్యం ఆమె చూపులో స్పష్టంగా కనబడుతూంది.

వార్డులో అడుగుపెట్టిన మాధురి ఎవ్వరి పలకరింపులకు సమాధానమివ్వకుండా మోహన్ మంచము మీద కూర్చుని "బావా!" అంది దుఃఖముతో పూడుకపోయిన గొంతులో.

ఆమె పిలుపు విన్న మోహన్ నాగస్వరం విన్న నాగులా కళ్ళు తెరిచి "మధూ వచ్చావా ... మధూ నాకు తెలుసు నీవు వస్తావని" అన్నాడు ఆనందంగా. మూడు రోజుల తరువాత మూసినకన్ను తెరచిన కొడుకును చూచి ఆ తల్లి తండ్రుల ముఖాలు వికసించాయి. "అమ్మా నీ కోసమే బెంగ పెట్టుకున్నాడు మావాడు" అని ప్రక్కన కూర్చున్న మేనత్త మాటలకు జవాబు చెప్పకుండా ముభావంగా వూరుకుంది మాధురి.

అప్పుడే ఆసుపత్రిలో చాలా మందికి ప్రఖ్యాత సినీ గాయని "మాధురి" వచ్చిందని తెలిసింది. అందరూవచ్చి ఆమెను పలకరించి



ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి
దేవి పిల్సు ముఖ్యంగా
ఆలస్యమైన, క్రమముగాకాక
పోయిన, బాధతోకూడిన, లేక
ఆగిపోయినబహిష్టకుదేవిపిల్సు
బాగుగ గుణమిచ్చును


1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును ...
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు
FULL COURSE 28 TABLETS Rs 11/-
HALF COURSE 14 TABLETS Rs 6.50
ప్రతిచోటదొరకును
Mfrs:- SEENU & CO., MADRAS-21
Avilable at all leading Chemists & Druggists.

పోషణయే కారణం
–పిన్నలు పెద్దలు ఉల్లాసంగా వుండటానికి

ఆల్బో-సాంగ్ మీకు పూర్తి పోషణను సమకూరుస్తుంది ఇందులో కాల్షియం, భాస్వరం, ఖనిజాలు, ముఖ్యమైన పోషక పదార్థాలు మరియు బలాన్నిచ్చే భారతదేశపు మూలికలు సమృద్ధిగా వున్నాయి అందుకనే ఇది మంచి ఆరోగ్యం కోసం ఆదర్శప్రాయమైన టానిక్. ఎదిగే పిల్లలు, పసిపాపలున్న తల్లులు, వృద్ధులు, కుటుంబంలో ప్రతి ఒక్కరికీ కూడా ఎంతో మేలైనది

ఆల్బో-సాంగ్ మీరు మామూలుగా తీసుకునే ఆహారాన్ని మరింత బలపరుస్తుంది, జీర్ణశక్తిని ఎంతో పెంపొందిస్తుంది ఆహారంలోని పోషక పదార్థాలను పూర్తిగా గ్రహించేలా చేస్తుంది అంతేకాదు, మీ నరాలకు విశ్రాంతిని కూడ కలిగిస్తుంది

ఆల్బో సాంగ్ పౌడర్ రూపంలోను మరియు మాత్రల రూపంలోను లభిస్తుంది. మాత్రలలో తీపి పదార్థం లేదు కాబట్టి అతి మూత్ర వ్యాధి వున్న వారు కూడ తీసుకోవచ్చు

జె. & జె. డిషేన్ లేబోరేటరీస్ (ప్రై.) లిమిటెడ్
హైదరాబాద్.

అల్బో-సాంగ్
కుటుంబంలో అందర్నీ ఆరోగ్యంగా వుంచేందుకే మరి.



ఎకానమి ఫ్యామిలీ పాకెట్' కోసం మీ డీలరును అడగండి.



వెళుతున్నారు. ఆ మధ్యనే క్రొత్తగా చేరిన డాక్టరు జైపాల్ మాధురి దగ్గరకు వచ్చి "మిస్ మాధురీ, యిన్నాళ్ళుగా మీ పాటలు వింటూ మిమ్మల్ని చూడాలని కలవరించే అభిమానులలో నేను ఒకడిని. ఇన్నాళ్లకు నా కోరిక తీరింది. మీలాంటి గాన కోకిలను కన్న తల్లి తండ్రులు నిజంగా అదృష్టవంతులు" అని ఆమెను అభినందించివెళ్లాడు.

మాధురి సుశ్రూషవల్ల రెండు మూడు రోజులలో కొంచెం కోలుకోగలిగాడు మోహన్. డాక్టర్లు యింక ఫర్వాలేదన్నారు.

"మాధురీ నీ మంచితనం తెలుసుకోలేక పోయానమ్మా యిన్నాళ్ళు. నన్ను క్షమించి మీ బావను పెళ్లి చేసుకొని మా యింటి కోడలువుకా తల్లి" అంది సావిత్రమ్మ. "ఏమంటావు తల్లీ" అన్నారు రఘురామయ్యగారు.

"మామయ్యా మీరు పెద్దవారు మీ మాటలను కాదనలేను కాని నా తల్లి తండ్రులు వున్నన్ని రోజులు ఎంతో గారాబంగా పెరిగాను, అలాగే అందరూ చీదరించి దూరంచేసిన రోజున నా కష్టాలు కూడా అక్కడే గడిపిన ఆ యింటిని, నా కష్టసుఖాలకు అండగా నిలచిన గంగులు, వెంకమ్మలను విడిచి నేను ఎక్కడికి రాలేను" అంది మాధురి. ఆమె మాటలకు నీరుగారిపోయిన తల్లి తండ్రులను చూసి "నాన్నగారూ మీరు ఎందుకు దిగులుపడతారు ఎలాగా అన్నయ్య పట్నంలో ప్రాక్టీసు పెడతాను అంటున్నాడుగా ఈ యింట్లోనే అన్నయ్యా వదినా వుంటారు ఏం వదినా ?" అంది లీల. "ఏమంటావురా ?" అన్నారు కొడుకుని. "నాన్నా నా మధూ నాకు దొరికాక ఎక్కడైనాసరే సంతోషంగా వుంటాను" అన్నాడు మోహన్ ఆనందంగా మాధురి వైపు చూస్తూ.

ఇంతలో అక్కడకు డాక్టర్ వచ్చి "మిస్. మాధురీ. ఇంక మీరు వారిని ఇంటికి తీసుకుని వెళ్ళవచ్చు" అన్నాడు "థాంక్యూ డాక్టర్" అని అక్కడ చెల్లించ వలసిన బిల్ చెల్లించి కాబోయే శ్రీవారు, అత్తమామలతో ఆడబిడ్డతో కారులో తన ఇంటికి బయలు దేరింది ప్రఖ్యాత సినీ గాయని "మాధురి" ఆనందంగా.